# సూర్య


నేటి దినపత్రిక


www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 4 నవంబరు 2024





## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి

- వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి -
పిహెచ్సి లలో మందులు అందుబాటులో ఉండాలిలి
- ఆర్.బి.ఎస్.కె టీం ఎప్పటికప్పుడు టెస్ట్ లను చేయాలిలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మిగతా 5 లో

## ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు అభిషేక్ ఎంపిక



మిగతా 5లో

## రూ. 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెసేదే..!



: టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

మిగతా 5లో

## సంపన్న వర్గాలకే పరిమితమైన ఆర్చరీ క్రీడ



మిగతా 4లో

## ఉపాధ్యాయులు నైపుణ్యతను పెంపొందించుకోవాలి

- పేరెంట్స్ తో సత్సంబంధాలు కలిగి ఉండాలి - ఢిల్లీ బృందం చే ఉపాధ్యాయులకు శిక్షణ - కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల సమ్మేటివ్ 1 అనాలసిస్ మరియు ఉపాధ్యాయుల శిక్షణ ప్రారంభోత్సవం

: కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగాని




మిగతా 4లో

## సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



మిగతా 4లో

# దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతా

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దశల వారీగా కాలనీలో అభివృఎద్ధి పనులను చేపడతామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాలసునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం ఆమె, ఏఈ మధురిమతో కలిసి డివిజన్ పరిధిలోని ఎంజె కాలనీలో పర్యటించారు. ఈ సందర్భం గా ఆమె స్థానికులను కలిసి వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో అనేక సంవత్సరాలుగా రోడ్లు లేవని, కరెంటు సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికులు తన దృఎష్టికి తీసు కుని వచ్చిన సమస్యలన్నీ నిధుల లభ్యతను బట్టి తప్పకుండా వెంటనే పరిష్కరిస్తానని హమీనిచ్చారు. ఈ కాలనీలో అభివృఎద్ధి పనులకు జీహెచ్ఎంసీకి ప్రతిపాదనలు పంపుతానని చెప్పారు.నిధులు మంజూరైన వెంటనే ఆయా అభివృఎద్ధి పనులు చేపడతా నని,అదే విధంగా విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారుల దృఎష్టికి తీసుకుని వెళతానని తెలిపారు. తాను మౌలాలి డివిజన్ లో చేస్తున్న



అభివృఎద్ధి పనులకు ప్రజలు అందరూ తమ సంపూర్ణ మద్దతు నివ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజె కాలనీ వాసులు వెంకటేష్ గౌడ్, ప్రసాద్ చౌదరి, అనంతరాం, శాంతారామ్, సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్‌లో జరిగే సీపీఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## జిల్లా కార్యదర్శి పి.సత్యం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలానగర్ లో పార్టీ ఆఫీసు లో శాఖ కార్యదర్శి ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చెయ్యాలని సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యడంలో కూకట్ పల్లి , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ల ప్రజల సహకారం అందించాలని కోరారు. గత 3 సంవత్సరంలలో జరిగిన పోరాటాలు భవిష్యత్ లో జరిపే పోరాటాల తీర్మానాలను ఆమోదిస్తుంది అని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తున్నాయి అని అన్నారు. ముఖ్యంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 5 నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి నియోజవర్గం లో 100పడకల ప్రభుత్వ హాస్పిటల్ లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాట్లు చెయ్యాలి అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లను వెంటనే అమలు చెయ్యాలని అన్నారు.




ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృఎష్ణ రావు, జిల్లా కమిటి సభ్యులు వెంకట్ రామయ్య, ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్, ఎం. శంకర్, ఎం. నరేష్,జిల్లా నాయకులు లింగస్వామి,ఏ. విజయ, శివ ప్రసాద్,పి. శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ ఆఫ్ రోబోటిక్స్‌ను స్థాపించడానికి నామ్టెక్-ఏబీబీ అవగాహన ఒప్పందం

## 2025లో స్కూల్ ఆఫ్ రోబోటిక్స్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఏబీబీ రోబోటిక్స్, న్యూ ఏజ్ మేకర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నాంటెక్)లు సంయుక్తంగా స్కూల్ ఆఫ్ రోబోటిక్స్ను స్థాపించడానికి అవగాహన ఒప్పందం (ఎంఓయు) పై సంతకం చేశాయి. 2025 నాటికి ఈ పాఠశాలను అందుబాటులోకి తీసుకొని రానున్నారు. భారత్లో ఆటోమేషన్, రోబోటిక్స్ నైపుణ్యాలు, పరిశ్రమ ఏకీకరణ విద్యలో ఉన్న అంతరాన్ని తొలగించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ ఒప్పందం చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఏబీబీ ఇండియా అధ్యక్షుడు (రోబోటిక్స్ అండ్ డిస్క్రీట్ ఆటోమేషన్ విభాగం) సుబ్రత కర్మాకర్ మాట్లాడుతూ.. విద్య, నైపుణ్యం, యువత ఉపాధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఉన్నత-నాణ్యత ఇంజనీరింగ్, సాంకేతిక విద్యలో పెట్టుబడి పెట్టనున్నామన్నారు. నైపుణ్యాలతో కూడిన విద్యను అందించి వారిని ఇప్పుడున్న కాలానికి అనుగుణంగా సన్నదం చేసేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. రోబోటిక్స్, ఆటోమేషన్లో వినూత్న విద్యావిధానాన్ని ఏకీకృఎతం చేయడానికి, తయారీ రంగం నిరంతర వృఎద్ధికి తాము మద్దతునిస్తున్నామన్నారు. నామ్టెక్ డైరెక్టర్ జనరల్ అరుణ్ కుమార్ పిళ్లై మాట్లాడుతూ.. దేశంలో రోబోటిక్స్ ఇంజనీరింగ్లో ప్రతిభావంతుల కొరత ఉందన్నారు. తయారీ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' (స్వయం-ఆధారిత భారతదేశం) భారతదేశ దృఎష్టితో, ఈ సహకారం రోబోటిక్స్ రంగం వృఎద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రపంచవ్యాప్తంగా పోటీ ప్రతిభను సృఎష్టించడంలో సహాయపడుతుందన్నారు. సుస్థిరత, నిర్వహణ సూత్రాలకు ప్రాధాన్యతనిస్తూ, సాంకేతికతలలో నైపుణ్యం కలిగిన ఉన్నత-నాణ్యత, ప్రపంచ-స్థాయి ఇంజనీరింగ్ వర్క్ఫోర్స్ను సృఎష్టించడం తమ లక్ష్యమన్నారు. స్కూల్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీస్, స్కూల్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ డిజైన్, ఏఐ, స్కూల్ ఆఫ్ సస్టైనబిలిటీ, స్కూల్ ఆఫ్ రోబోటిక్స్, స్కూల్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ వంటి ఐదు పాఠశాలలు నామ్టెక్ నిర్మించిందన్నారు. 2023లో, భారతదేశం 8,510 ఇండస్ట్రియల్ రోబోట్ల ఇన్స్టాలేషన్తో కొత్త రికార్డును నెలకొల్పింది, ఇది గతేడాదితో పోలిస్తే 59% పెరుగుదలను సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా, వార్షిక రోబోట్ ఇన్స్టాలేషన్లలో భారతదేశం ఇప్పుడు ఏడవ స్థానంలో ఉంది. ముఖ్యంగా రోబోటిక్స్ ఇంజనీర్లు, రోబోట్ డిజైన్ ఇంజనీర్లు, అప్లికేషన్ ఇంజనీర్లు, స్మార్ట్ ఫ్యాక్టరీ డిజైనర్లు వంటి ఉద్యోగాల కోసం రోబోటిక్స్ రంగం ఉద్యోగావకాశాల పెరుగుదలను ఎదుర్కొంటోంది.

# విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ సందర్భంగా..వాకథాన్ నిర్వహించిన: ఎల్ఐసి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : విజిలెన్స్ అవేర్నెస్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో ఆదివారం జంట నగరాల్లో ( హైదరాబాద్ ,సికింద్రాబాద్) లోని ఉన్న అన్ని కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఏజెంట్ల భాగస్వామ్యంతో వాకథాను నిర్వహించింది. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ప్రతి సంవత్సరం జరుపబడుతోంది. అత్యంత చిత్తశుద్ధి కలిగిన వ్యక్తిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఈ కార్యక్రమాలు ప్రతి ఏడాది జరువుతారు. ఎల్ఐసి లో, అక్టోబర్ 28న సమగ్రతా ప్రతిజ్ఞతో ప్రారంభమై ఈ ఆదివారం వాకథాన్ తో కార్యక్రమాలు ముగిశాయి .ఈ వారంలో ఆన్లైన్ క్విజ్, ఆన్లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ వాకథాన్ 450 మంది సిబ్బంది ఏజెంట్లు పాల్గొన్నారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, మింట్ కాంపౌండ్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్, ప్రసాద్ ఐమాక్స్, లుంబినీ పార్క్ మీదుగా ఎల్బీసీ జోనల్ కార్యాలయం వద్ద ముగిసిన పాదయాత్రను జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. దారి పొడవునా అవగాహన కల్పించే సందేశాల ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం పునీత్ కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగించారు, రోజువారీ కార్యకలాపాలలో విజిలెన్స్ కోణంలో అంతర్దృఎష్టియొక్క ప్రాముఖ్యత ను విశ్లేషిస్తూ,ప్రివెంటివ్, శిక్షాత్మక విజిలెన్స్ ద్వారా అవినీతిని అరికట్టడంలో ప్రివెంటివ్ విజిలెన్స్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఎస్ఐసి తన మొదటి విజిలెన్స్ మాన్యువల్ ను ప్రారంభించిందని, దీనిని సిఇఒ, ఎండి సిద్ధార్థ్ మొహంతి ముంబైలోని సెంట్రల్ ఆఫీస్ లో ఆవిష్కరించారని ఆయన తెలిపారు. రీజనల్ మేనేజర్ ఆర్. సతీష్ బాబు మాట్లాడుతూ, అవినీతి దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ఉద్దేశమన్నారు. జోనల్ విజిలెన్స్ అధికారి కె. సునందన్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం సివిసి పాఠశాల, కళాశాల స్థాయిలలో ఉపన్యాసాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇది యువత మనస్సులలో నివారణకు సందేశాన్ని తీసుకువెళుతుందని అన్నారు. ఎం రవి కుమార్, ఉతుప్ జోసెఫ్, జి. మధుసూధన్, ప్రమోద కుమార్ సాహూ ఇతర ఉన్నతాధికారులు వాకథాన్ పాల్గొన్నారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడంలో పోలీసు బృఎందాలు తోడ్పడి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు సహకరించారు.

# వైభవంగా సదర్ వేడుకలు





మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : నేరేడ్ మెట్ లోని మూడుగుళ్ళ వద్ద 'సదర్' వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. నేరేడ్ మెట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి, తమ ఇంటి నుంచి ర్యాలీగా మూడుగుళ్ళ వద్దకు తీసుకుని వచ్చారు. దున్నపోతులు రెండు కాళ్లను పైకి ఎత్తి చేసిన విన్యాసాలకు ఆహుతులు మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ హజరైనారు. ఈ సందర్భంగా యాదవులకు సదర్ ,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సదర్ ఉత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా జరిపినందుకు యాదవులను ఆయన ప్రత్యేకంగా అభినందిం చారు. దీపావళి తరువాత యాదవులు నిర్వ హిస్తున్న సదర్ వేడుకలు ప్రజలకు ఎంతో సంతోషానిస్తాయన్నారు.యాదవులు పశువు లను ఎంతో ప్రేమతో పెంచుకుం టూ వాటితో వేడుకలు నిర్వహిస్తుండడం గర్వించ దగిన విషయమన్నారు. యాదవుల అభ్యున్నతికి బీజేపీ పాటుపడుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో పూలపల్లి సుందర్ యాదవ్, రాజు యాదవ్, నరేందర్, సర్వేష్, చిన్నయాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత డీఎన్ వెంకటేశ్‌కు ఘననివాళులు : గీతామూర్తి



ముషీరాబాద్,మేజర్న్యూస్ : డీఎన్ వెంకటేశ్ బీజేపీ నేత ఆకస్మిక మృతి బాధాకరమని సీనియర్ బీజేపీ నేత, తెలంగాణ బీజేపీ సంస్థాగత ఎన్నికల సహరిటర్నింగ్ ఆఫీసర్ గీతామూర్తి పేర్కొన్నారు. ఘననివాళులు అర్పించారు. పార్టీనే జీవితంగా భావిస్తూ అత్యంత క్రమశిక్షణతో ఎదిగిన వెంకటేశ్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని సంతాపం తెలిపారు.పార్టీపట్ల నిబద్ధతతో ఉండే గొప్ప కార్యకర్తలు, నేతల ఆకస్మిక మృతి పార్టీకి తీవ్రనష్టాన్ని గురిచేస్తుందని , వెంకటేశ్ లేని లోటును పూడ్చడం కష్టమని ఆమె వెంకటేశ్ కుటుంబానికి తన ప్రగాఢసానుభూతిని తెలిపారు.ఈమేరకు బీజేపీనేత గీతామూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

# మాధవ నగర్ కాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఇటీవల చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ లో చిన్నారి వీధి కుక్కల బారిన పడి తీవ్ర గాయాలు పాలైన సంఘటన చోటుచేసు కుంది. మాధవ నగర్ కాలనీలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని, కాలనీవాసులు వాటి పట్ల అప్రమత్తంగా వ్యవహరించి వాటి బారిన పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.కాలనీవాసులు వీధి శునకాల బారిన పడకుండా జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.కాలనీలో నీ రోడ్ నెంబర్ సెవెన్ మరియు రోడ్ నెంబర్ వన్ ఎస్ వి కాలనీలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయి చిన్నపిల్లలని అతికిరాతంగా కరుస్తున్నాయని , ఎవరికివారు తగు జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సమాచారం అందించే బాధ్యత కాలనీవాసులపై ఉంది. పిల్లలని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి కాలనీవాసులు అందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు స్పందించి జిహెచ్ఎంసి వారికి తెలియజేసి ప్రజా ప్రతినిధులు దృఎష్టికి తీసుకెళ్లి కుక్కల భారీ నుండి కాలనీవాసులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు సిపి అనురాధ

**- సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు - రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి**
**అక్రమ రవాణా చేయరాదు - డ్రంక్ అండ్ డ్రైవ్/మద్యం సేవించి వాహనాలు నడపరాదు**
**- 53 కేసులు నమోదు చేసిన పోలీసులు**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని రాజీవ్ రహదారిపై శనివారం రోజున సాయంత్రం నుండి రాత్రి వరకు పోలీసులు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందనీ సిపి అనురాధ తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 53 నమోదు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన వారిపై నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై 65 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణ , డ్రగ్స్ , మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వాహనాల తనిఖీలలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సీఐ శ్రీను, సిద్దిపేట డివిజన్, హుస్నాబాద్ డివిజన్, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ సాహిత్య సదస్సు విజయవంతం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని వీరశైవ సమాజం ఎడ్ల బజార్ వారు నిర్వహిస్తున్నటువంటి వీరశైవ సాహిత్య సదస్సు కార్యక్రమంలో భాగంగా ప్రథమంగా పూజ్య గురువులు షట్ స్థల బ్రహ్మ శ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి, శ్రీ వీరేశ్వర శివాచార్య మహాస్వామి, శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ మహాస్వామి, హిరేమట్ మల్లికార్జున స్వామివారు పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమం ప్రారంభించినట్లు సమాజం అధ్యక్షులు గందిగ రాజు అన్నారు. అత్యంత ప్రాచీనమైనటువంటి ధర్మం ఈ వీరశైవ ధర్మం ఈ ధర్మం ముందు తరాలకు అందజేయాలి అన్న గొప్ప సంకల్పంతో వీరశైవ సమాజం ఎడ్ల బజారు వారు ఈ సదస్సును నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, వీరశైవ ధర్మ ప్రచార అధ్యక్షులు జగదేవ్ హీరామట్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాచార్య స్వాములు అన్నారు. ఈ సాహిత్య సదస్సులో పత్ర సమర్పణ మరియు ప్రవచన కార్యక్రమం లో భాగంగా శ్రీ రంజోల్ రాచయ్య స్వామి - వీరసేవ ధర్మ విశిష్టత అనే అంశం పైన ప్రవచనం. శ్రీ నాగ మల్లయ్య స్వామి- పంచాచారములు బసవపదం అనే అంశం పైన ప్రవచనం. శ్రీ మడుపతి విశ్వనాథ స్వామి - ఇష్ట లింగ పూజ విశిష్ట అనే అంశంపై పాత్ర సమర్పణ. జంగం మహేష్ స్వామి సదాశివపేట- వీరశైవ ధర్మ ఆచరణలో యువత పాత్ర అనే అంశం పైన పత్ర సమర్పణ. శ్రీమతి వీణ- సేవ సాహిత్యంలో స్త్రీ అనే అంశం పైన పత్ర సమర్పణ. శ్రీ రాజశేఖర్ స్వామి- సర్వజ్ఞ శతకంపై పాత్ర సమర్పణ. డాక్టర్ శ్రీ మంతయ్య స్వామి- వీరశైవ ధర్మం- శివుని విశిష్టత అనే అంశంపై పత్ర సమర్పణ. శ్రీ పోలే విశ్వనాథం- అష్టావరణముల విశిష్టత అనే అంశంపై పాత్ర సమర్పణ. వివిధ అంశాల పైన ప్రవచన కర్తలు



ఉపన్యాసలను అందజేయడం జరిగిందని సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ అనిమిశెట్టి జయప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమం లో సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అపర్ణ శివరాజ్ పాటిల్, వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు అడిగే జగదీశ్వర్, నాయి కోటి రామప్ప, మల్లికార్జున పార్టీ, బాబు పాటిల్, శీల మల్లన్న, సులగంట సిద్దేశ్వర్, కోట గుండప్ప, పాసారం శ్రీనివాస్ , చెదిరి బద్రీనాథ్, జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, వీరసేవ సమాజం ఎడ్ల బజార్ గౌరవ సభ్యులు వీర శైవ ప్రధాన కార్యదర్శి సింగిరి కేరి వినోద్ కుమార్, కోశాధికారి అమ్రాధి రాచన్న, వీర మహేందర్, కశెట్టి రమేష్, సిందోల్ రవి, బికులూరు సురేష్, సింధోల్ వినోద్, హ నిమ్మిశెట్టి రచప్పా బసవరాజ్, శేఖర్, వైద్యనాథ్, లోకేష్, మల్లికార్జున్ సమాజం చౌకిమఠం గౌరవ సభ్యులు మరియు మహిళా మండలి భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సాహిత్య సదస్సులో చివరగా వందన సమర్పణ సిందిరి కేరి వినోద్ కుమార్ వందన సమర్పణ చెబుతూ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.

# మూడు రోజుల్లోనే దొంగతనం కేసును చేదించిన పేట పోలీసులు

**దొంగల నుండి 8 తులాల బంగారం 20 తులాల వెండి స్వాధీనం.. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి**

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : . మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలోని వెంకటేశ్వర కాలనీలో పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పెద్ద శంకరంపేట పోలీసులు మూడు రోజుల్లోనే ఛేదించి దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి ఆదివారం తెలిపారు.. వివరాల్లోకి వెళితే పెద్ద శంకరంపేట లోని వెంకటేశ్వర కాలనీలో అల్లాదుర్గం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సీమన్ ఇంటికి తాళం వేసి వెళ్లడంతో గుర్తుతెలియని వ్యక్తులు 8 తులాల బంగారం 20 తులాల వెండి కొంత నగదును దొంగి లించారు.. పెద్ద శంకరంపేట పోలీసులు ఈ కేసును సైంటిఫిక్ ఆధారాలతో వెంటనే చేదించి నిందితులను అరెస్టు చేశారు జగిత్యాల జిల్లా మెట్పల్లి కి చెందిన వెల్లపు కాశీరాం.. మెట్పల్లికి చెందిన వేళ్ళపు నిర్మల.. కామారెడ్డి జిల్లా గాంధారి కి చెందిన వడ్డె శ్రీకాంత్ లు దొంగిలించడంతో వారి వద్ద నుండి 8 తులాల



బంగారం.. 20 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.. నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు వివరించారు.. పెద్ద శంకరంపేట పోలీసులు మూడు రోజుల్లోనే దొంగతనానికి సంబంధించిన కేసును చేదించడంతోపాటు దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకోవడం పట్ల వారిని పలువురు అభినందించారు.. ఈ కార్యక్రమంలో పేట ఎస్సై శంకర్.. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి మాజీ ఎంపీపీ ఆర్థిక సహాయం

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మ్యాదరి ప్రవీణ్ తల్లి ఇటీవల మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. పార్టీ కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలవాల్సిన బాధ్యత నాయకుల పై ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకరయ్య మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్,
మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ గౌడ్ నాయకులు విష్ణుమూర్తి వెంకటేష్ కృష్ణ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొల్చారంలో ఛత్రికి భూమి పూజ

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోగల పార్శినాత 108. దిగంబర జైన మందిరం సంబంధించిన కొల్చారంలో గల వీరభద్ర దేవస్థానం సమీపంలో 35 సంవత్సరాల క్రితం తవ్వకాల్లో బయటపడిన పార్శినాత విగ్రహానికి ఆ మతానికి చెందిన దాతలు కొల్చారంలో బస్ స్టాప్ సమీప దూరంలో ఉన్న వ్యవసాయ పొలాన్ని కొనుగోలు చేసి ఆలయాన్ని నిర్మించారు అప్పటినుంచి పూజలు నిర్వహిస్తున్నారు ఇటీవల కొల్చారం జైన మందిరానికి విచ్చేసిన ప్రసన్న సాగర్ మహారాజ్ రావడంతో గుడిలో పూజలు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ప్రసన్న సాగర్ మహారాజ్ ఆదేశాల మేరకు గత 35 సంవత్సరాల క్రితం తవ్వకాల్లో బయటకు వచ్చిన జైన పార్శినాత దిగంబర 108. స్వామివారి జ్ఞాపకాల మేరకు అట్టి స్థలంలో ఛత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రసన్న సాగర్ మహారాజుస్వాముల తో వివిధ స్వాములు వారితో పాటు ఆలయ కమిటీ సభ్యులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో పెద్ద ఎత్తున భజనలు చేస్తూ వెళ్లి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుమిత్ చందా జేన్ స్థానిక మాజీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్ కొల్చారం కారోబార్ వడ్ల ప్రభాకర్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ సంస్థ చైర్మన్గా పదవి స్వీకరణ



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ పిలుపుమేరకు రేపు మెదక్ లో జరగబోయే చిలుముల సువాసిని రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్గా పదవి బాధ్యతలు అందుకోబోతున్న సందర్భంగా కొల్చారం మండలం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పదవి చేపడుతున్న శుభ సందర్భంగా మెదక్ లో జరగబోయే పదవి బాధ్యతలు చేపడుతున్న సుహాసిని రెడ్డికి ఘన స్వాగతం పలికి విజయవంతం చేయవలసిందిగా కొల్చారం మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ పిలుపునిచ్చారు కార్యక్రమానికి విచ్చేయుచున్న . కొండా సురేఖ పర్యావరణ దేవధ్యాయ శాఖ మంత్రివర్యులు. దామోదర్ రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రులు. డా రియాజ్ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్. మైనంపల్లి రోహిత్ స్థానిక ఎమ్మెల్యే. మైనంపల్లి హనుమంతరావు. చిలుముల మదన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే. విచ్చేయుచున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని కొల్చారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ కొల్చారం మండల కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దార్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని వావిలాల,జిన్నారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక తాసిల్దార్ బిక్షపతి ఆదివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలులను చేపట్టాలని సూచించారు.ధాన్యం కొనుగోలు చేసిన వారంలోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఐకెపి సిబ్బందికి తాసిల్దార్ సూచించారు. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం నరేందర్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా వనదుర్గ సన్నిధి





పాపన్నపేట మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధి ఆదివారం జనసంద్రంగా మారింది .ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ఏడుపాయల కుపెద్ద ఎత్తున చేరుకున్న భక్తులు ,మంజీరా నది లోని వివిధ పాయలలో పుణ్య స్నానాలు చేసి ,వన దుర్గ భవాని మాత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి బ్రహ్మచారి రవికుమార్ శ్యామ్ తదితరులు భక్తులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేశారు. వేద బ్రాహ్మణులు , శంకర్ శర్మ ,పార్థివ శర్మ రామ శర్మ రాజశేఖర్ శర్మ మురళి చారి తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట పోలీసులు తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

# సంపన్న వర్గాలకే పరిమితమైన ఆర్చరీ క్రీడ

## రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజుకు సన్మానం: ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : సంపన్న వర్గాలకే పరిమితమైన ఆర్చరీ( విలువిద్య) క్రీడ రాష్ట్ర స్థాయి అధ్యక్ష బాధ్యతలు ప్రముఖ న్యాయవాది, టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ తలకొక్కుల రాజుకు దక్కడం గజ్వేల్ కే గర్వకారణమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త స్పష్టం చేశారు. ఆదివారం గజ్వేల్ లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో వారు ప్రసంగించారు. ప్రధాన క్రీడలలో ఆర్చరీ క్రీడ ఒకటి కాగా, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ క్రీడ గ్రామీణ స్థాయికి విస్తరింప చేయాలని ఆకాంక్షించారు. ప్రాచీన యుగ%శీ%లో అత్యంత ప్రాధాన్యత కలిగిన విలువిద్య క్రీడ కాలక్రమేనా అంతరించిపోగా, ఈ క్రీడకు సాంకేతికత జోడించడంతో రాజవంశీకులు, ఉన్నత వర్గాలు, ధనికులు, సంపన్న వర్గాలకు పరిమితమైందని అన్నారు. అయితే విస్తృత సామాజిక సేవలు, ప్రజా కళలు పోషిస్తూ వన్నె తెస్తున్న సామాన్య వ్యక్తి రాజుకు ఈ ఉన్నత పదవి దక్కడం హర్షనీయమని, ఆయన నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలకు ఈ క్రీడ విస్తరిస్తుందనే నమ్మకం ఉన్నట్లు తెలిపారు. కొడితే కుంభస్థలాన్ని కొట్టాలనే పట్టుదలతో ఉన్నత పదవి సాధించగా, గ్రామీణ ప్రాంత ఆర్చరీ క్రీడాకారులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని చెప్పారు. అలాగే పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందని ద్రాక్షగా ఉన్న న్యాయాన్ని హైకోర్టు అడ్వకేట్ గా తన సలహాలతో బడుగుల దరి చేర్చినట్లు కొనియాడారు. అనంతరం రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ గా ఎన్నికైన తలకొక్కుల రాజు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ గజ్వేల్ లో మొట్టమొదటగా ఆర్చరీ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ప్రపంచ స్థాయిలో ఆర్చరీ క్రీడకు అత్యంత ప్రాధాన్యత ఉండగా, ఒలింపిక్ క్రీడల్లో దీపిక కుమారి, లింభారాం వంటి క్రీడాకారులు ప్రతిభ చాటుతూ దేశానికి మంచి పేరు చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా 50 ఏళ్లకు సరిపడా ఆర్థిక వనరులు సమకూర్చి టీవైఆర్ ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు విస్తృతం చేయగా, రాష్ట్ర ఆర్చరీ అధ్యక్ష పదవి దక్కడం మరింత బాధ్యత పెంచిందని పేర్కొన్నారు. విద్యలో క్రీడలు భాగం కావాలని, తద్వారా ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ దక్కించుకోవచ్చని అన్నారు. అయితే గజ్వేల్ ప్రాంత క్రీడాకారులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఈ అద్భుత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత మాస్టార్జి తాను రచించిన పాట చదివి వినిపించగా, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు వంటేరు గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య గుప్త, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ గుప్త, ఐఎంఏ నాయకులు డాక్టర్ లింగం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాండరి, పద్మశాలి సంఘ అధ్యక్షులు రాజారాం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ నేత సత్యనారాయణ, పద్మశాలి యువజన విభాగం అధ్యక్షులు ప్రే%శీ% కుమార్, నిర్వాహకులు రమణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నైపుణ్యతను పెంపొందించుకోవాలి

**- పేరెంట్స్ తో సత్సంబంధాలు కలిగి ఉండాలి - ఢిల్లీ బృందం చే ఉపాధ్యాయులకు శిక్షణ - కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల సమ్మేటివ్ 1 అనాలసిస్ మరియు ఉపాధ్యాయుల శిక్షణ ప్రారంభోత్సవం : కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగాని**




పటాన్ చెరు మేజర్ న్యూస్... ఉపాధ్యాయులు తమ నైపుణ్యతను ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూనే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయగలరని కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగాని అన్నారు. ఆదివారం పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఆ సంస్థ ఇంచార్జ్ డైరెక్టర్ అచ్చే నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల సమ్మేటివ్ 1 అనాలసిస్ మరియు ఉపాధ్యాయుల శిక్షణ ప్రారంభోత్సవంలో కృష్ణవేణి టాలెంట్, మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మన్ రాజు సంగాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు నైపుణ్యత కలిగిన ఢిల్లీ బృందంతో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో రాజు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థుల సంఖ్య పెరిగేలా అడ్మిషన్స్ ఎలాచేయాలి, పేరెంట్స్ తో ఎలా మాట్లాడాలి, ఉపాధ్యాయుల మధ్య సంబంధాలు, గూగుల్, యూట్యూబ్, మరియు ఫేస్ బుక్ లో రేటింగ్స్ ఎలా ఉన్నాయి, పాఠశాలలో ఏ ఏ ఆక్టివిటీస్ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజు సంగాని మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి వారిలో నిమిడి ఉన్న జ్ఞానాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. ఆ సంస్థ జోనల్ ఇన్చార్జి బుచ్చిరెడ్డి, ఎండి కాజా హుస్సేన్, అకాడమీ డైరెక్టర్ మురళి, శంకర్ పల్లి, భానూర్, పటాన్ చెరు, నారాయణఖేడ్, షాద్ నగర్ బ్రాంచ్ లతోపాటు బ్రాంచీల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ గా సుహాసిని రెడ్డి

### *నేడు బాధ్యతల స్వీకరణ ఇద్దరు మంత్రుల రాక*



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్: మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా చిలుముల సుహాసిని రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 4న బాధ్యతలు చేపట్టనున్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో ఉన్న కౌడిపల్లికి చెందిన సుహాసిని రెడ్డి సిపిఐ నేత, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కోడలు. సిపిఐ పార్టీలో ఉండి తెలంగాణ సాధన కోసం 2001లో టీఆర్ఎస్ లో చేరి కౌడిపల్లి ఎంపిపి అధ్యక్షురాలు అయ్యారు. గడిచిన ఎన్నికల్లో ఆమె కుమారుడు శేష సాయి రెడ్డి చిలప్ చెడ్ జెడ్పిటీసీగా గెలుపొంది కొద్ది రోజులకే రాజీనామా చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన కొడుకుతో కలిసి సుహాసిని రెడ్డి బీఆర్ఎస్ కు రాజీనామా చేసి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుహాసిని రెడ్డి ఉన్నత విద్యావేత్త ఎం.ఎ, బీ.ఎడ్ చదివింది. 1992-2001-సిపిఐ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పనిచేశారు. 2001-2009 మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా టీఆర్ఎస్ తరపున పనిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆమెకు నామినేటెడ్ పదవి వరించింది. మెదక్ గ్రంథాలయ సంస్థ ఆవరణలో జరిగే పదవీ బాధ్యత, ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంత్రులు దామోదర్ రాజనర్సింహా, కొండా సురేఖ హాజరుకానున్నారు. గ్రంథాలయ ప్రాంగణంలో 3 వేల మందికి ఏర్పాట్లు చేస్తున్నారు.

## వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభించిన ఎంఈఓ అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని మండల విద్యాధికారి అంజయ్య స్థానిక నాయకులు తుకారాం తో కలిసి రిబ్బెన కత్తిరించి ప్రారంభించారు. పురోహితులు సంగయ్య స్వామి వేద మంత్రోచ్చరనలతో చేసిన పూజ కార్యక్రమం నిర్వహించారు అనంతరం టెంకాయ కొట్టి కేంద్రాన్ని ప్రారంభించారు. ఎస్బిఐ గ్రామీణ ప్రాంతాల్లో సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం శుభసూచికమని ఎంఈఓ అంజయ్య అన్నారు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు ఈయొక్క కార్యక్రమం లో నిర్వాహకులు జి. గోపాల్ మాజీ సర్పంచ్ నాగార్జున, స్థానికులు సోన్నాయిల రవి,అల్గోల్ రాజు,నర్సింలు, శీను, ఖధీర్, ప్రకాష్ రెడ్డి,జహీర్, లింగం, పెంటయ్య, సాయిరాం తదితరులు ఉన్నారు.

## నల్ల పోచమ్మకు మాజీ సర్పంచ్ ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మల్లేష్ దంపతులు నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఎం 15వ మహాసభ విజయవంతంగా కొనసాగింది



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని గత రెండు రోజులుగా లింగారెడ్డి గార్డెన్ లో జిల్లా మహాసభలు ఘనంగా కొనసాగాయి ఆదివారం నూతన కమిటీ ఎన్నికతో ముగిసినాయి. నూతన జిల్లా కార్యదర్శి గా కే.నర్సమ్మ, కార్యదర్శివర్గ సభ్యులుగా ఏ.మల్లేశం, బి.బస్వరాజు, కే.మల్లేశం, ఏ.మహేందర్ రెడ్డి, బి.బలమని., కార్యవర్గ సభ్యులుగా కే.నాగరాజు, కే.బాగయ్య, జే.సంతోష్, కే.ప్రవీణ్, డి.మల్లేశం, సి.ఎచ్ అజయ్ కుమార్ ఎన్నికయ్యారు. మొత్తం 15 మందితో జిల్లా కమిటీ ఎన్నికైంది. ఈ మహాసభలకు రాష్ట్ర పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.జయలక్ష్మి హాజరయ్యారు. ఈ మహాసభల్లో, రైతులు, కార్మికులు, మహిళలు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువజనులు , జిల్లా అభివృద్ధి తదితర సమస్యల పై పలు తీర్మానాలు మహాసభ ఆమోదించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం.అడివయ్య, రమేష్, అనిల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి దారుణ హత్య , విచారణ చేపట్టిన పోలీసులు

మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ : గుర్తు లేని వ్యక్తిని నిప్పంటించి దారుణంగా హత్య చేశారు ఈ సంఘటన చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఆదివారం వెలుగు చూసింది వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా చిన్న శంకరం పేట్ మండల కేంద్రంలో చేగుంట మెదక్ రహదారి అనంత పద్మనాభ స్వామి గుట్ట వద్ద బస్టాండ్లో ఆదివారం తెల్లవారు జామున దుండగులు దారుణంగా హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన గుర్తుతెలియని యువకుని శవం గ్రామస్థులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి పోలీసులుదర్యాప్తు చేస్తున్నరు. గత నెల 24తేదిన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవంఇలో పెట్రోల్ పోసి దారుణ హత్యకు పాల్పడిన సంఘటన మరవకముందే అదే తరహాలో మరో హత్య జరిగదంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వరుస హత్యలు ఒకే తరహాలో జరగడంతో పోలీసులకు సవాల్ గా మారింది అని చెప్పవచ్చు జిల్లా ఎస్పీ చిన్న శంకర్పేట మండల కేంద్రాన్ని సందర్శించారు హత్యకు గల కారణాలను విచారిస్తున్నారు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొంటున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి

**- వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి - ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి - పిహెచ్సి లలో మందులు అందుబాటులో ఉండాలిలి**
**- ఆర్.బి.ఎస్.కె టీం ఎప్పటికప్పుడు టెస్ట్ లను చేయాలిలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా మనోరాబాద్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సమయపాలన పాటించాలని, అన్ని సబ్ సెంటర్ , పిహెచ్సి జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.రోజుకి రెండు పీహెచ్సీ ల వైద్య అధికారులతో, ఏఎన్ఎం ,ఆశ లతో ఓపి , గర్భిణీ నమోదు తదితర అంశాల లో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలని అన్నారు.అలాగే పీహెచ్సీ వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు.దీర్ఘాకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు .అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్ బి ఎస్ కే టీం క్షుణ్ణంగా పరిశీలించి... వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని... దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై ఓరింటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు సబ్ సెంటర్ , పిహెచ్సి లా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు వచ్చే నెల 5 వ తేదీ వరకు 100% శాతం ఎన్ సి డి స్క్రీనింగ్



సేవలు పూర్తి చేయ్యాలన్నారు ఆర్ బి ఎస్ కే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ అమలు చేయాలన్నారు. ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెసేదే..!

## టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



కొండాపూర్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొండాపూర్, గొల్లపల్లి సొసైటీలలో ఆదివారం వడ్ల కొనుగోలు కేంద్రాలను టీజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే ఏక కాలంలో రూ. 2లక్షల రుణమాఫీ ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని సీజన్ లో సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. రైతులకు ఏ ఇబ్బంది జరగకుండా సొసైటీ కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అన్ని సౌకర్యాలు కల్పించి వడ్లను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ ప్రదీప్, ఆత్మ కమిటీ చైర్మెన్ ప్రభు, మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి, సొసైటీ చైర్మెన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు వెంకటేశం గౌడ్, నరసింహులు, పార్టీ నాయకులు ప్రభుదాస్, జగదీష్, మల్లారెడ్డి, రామారావు, దేశ్పాండే, సునీల్ ఆంజనేయులు, నర్సింలు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్:- కొండాపూర్ మండల పరిధిలోని కొండాపూర్ గొల్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల ద్వారా వరి కొనుగోలు ప్రారంభించిన టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారు ప్రారంభించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు ఖరీఫ్ సీజన్లో సన్నబడ్లకు 500 కలిపి ఇవ్వడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ సొసైటీ చైర్మన్లు మాణిక్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి మాజీ సర్పంచులు వెంకటేశం నర్సింలు మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీలు నర్సింహారెడ్డి భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్న కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధిలోని బీడీఎల్ కాలనీ వెనకాల నూతనంగా ఏర్పాటు చేస్తున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ స్థలంను ఎలక్ట్రికల్ డి ఈ భాస్కర్ రావు, ఏడి.ఈ దుర్గ ప్రసాద్ రావ్,ఏఈ తిరుపతమ్మ ,సంజీవరావు,రెవెన్యూ అధికారి శ్రీకాంత గార్ల తో కలిసి ప్రభుత్వ స్థలం నీ పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు,కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి .గత కొన్ని రోజుల నుండి తరుచూ విద్యుత్ కోతల తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి %u+ుూాణజూ% ద్వారా నూతన 33/11 సుబస్టేషన్ మంజూరు కావడం తో రామచంద్రాపురం,భారతి నగర్



డివిజన్ ప్రజలకు శాశ్వతంగా విద్యుత్ సమస్య పరిష్కారం అవుతుంది అని అన్నారు.వారి తో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,నగేష్ యాదవ్, పర్మేశ్ యాదవ్, ఐలెష్ యాదవ్,కాలనీ డైరెక్టర్లు పాషా,రమేష్,విట్టల్ రెడ్డి పాల్గొన్నారు.

## భవిత కళాశాలలో దీపావళి వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భవిత కళాశాలలో దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా కళాశాల కరస్పాండెంట్ బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా అమ్మవారికి పూజలు నిర్వహించి, దీపావళి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ దీపావళి పండుగతో అందరి జీవితాల్లో కూడా వెలుగులు వెలగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందన్నారు. భవిత కళాశాలలో ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి



విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపడం మా భవిత కళాశాల యొక్క లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు అభిషేక్ ఎంపిక



జిన్నారం మేజర్ న్యూస్:68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో నిర్వహించిన



క్రికెట్ పోటీలలో అమీన్ పూర్ మండలంలోని ఐలాపూర్ తండాకు చెందిన పారిశ్రామికవేత్త శ్రీను నాయక్ కుమారుడు పాతులూత్ అభిషేక్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో ఎంపికయ్యారు.క్రీడాకారుడు అభిషేక్ ఎంపికపై సెలక్షన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, పవన్ చౌహాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షుడిగా నవాబు రాచిరెడ్డి నియామకం



సంగారెడ్డి మెజార్ న్యూస్...తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం ,సంక్షేమం కోసం నా వంతు గట్టి కృషిని చేసీ ఉద్యమకారులందరికి ప్రభుత్వపరంగా న్యాయం జరిగేలా శ్రమిస్తానని నవాబు రాచిరెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా నవాబు రాచిరెడ్డి ని నియమించారు. ఈ సందర్భంగా నవాబు రాచి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఎలా శ్రమించానో అదే తరహా సంగారెడ్డి జిల్లా ఉద్యమ కారుల ఆత్మ గౌరవం,సంక్షేమం కోసం నిబద్ధతగా పని చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్ డిఓ జ్యోతి



హత్నూర మేజా న్యూస్..సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం డి ఆర్ డి ఓ జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని ఏ రోజుకు ఆరోజు వెంట వెంటనే మిల్లులకు తరలించాలని ప్రతిరోజు ట్యాబ ఎంట్రీ పూర్తి పుస్తకాలను అప్డేట్ లో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా మంచి సౌకర్యం ఫస్ట్ ఎయిడ్ బాక్సులు గోనే సంచులు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జయశ్రీ, ఏపిఎం దేవేందర్, సీసీలు మహేష్, నాగరాణి, వివోఏలు లక్ష్మయ్య, జ్యోతి, ఏ ఈ ఓ రమేష్, రైతులు తదితరులు ఉన్నారు

## బిఆర్ నాయుడఃను కలిసిన మాణిక్యం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ ఆలయానికి నూతనంగా ఎన్నికైన టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు (టీవీ5 అధినేత) తన కార్యాలయం నందు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా డిసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, శ్రీనివాస్ గౌడ్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలి

## బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ మండల పరిధిలోని రిమ్మనగూడ గ్రామంలో పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ లో సిసిఐ కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా సగానికి పైగా పత్తి రైతులు దళారులకు అమ్ముతున్నారని, దళారులు రూ.5500 నుంచి 6000 వేల వరకు రైతులకు చెల్లించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దళారులతో కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కవడంతో ప్రభుత్వం దళారుల మధ్యలో రైతులు నలిగిపోతున్నారని ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సిసిఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి క్వింటాల్ కు రూ. 7500 రైతులకు చెల్లించి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళారులు సీసీఐ కొనుగోలు కన్నా క్వింటాలుకు రూ. 1000 అదనంగా చెల్లించి కొనుగోలు చేసేవారని గుర్తు చేశారు. దళారులు కాంగ్రెస్ ప్రభుత్వం తో కుమ్మక్కై సీసీఐ రేటు కంటే తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో మార్కెట్ లో దళారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ధరలు తగ్గించి కొనుగోలు చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని స్పష్టం చేశారు. దళారుల వలన రైతులు మోసపోతున్నారని, వెంటనే అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు కురవడం వల్ల ఎకరానికి 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 6 నుంచి 7 క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి రావడంతో రైతులు నష్టపోయారని అన్నారు. దాంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడం వల్ల రైతులు దిగులు చెందుతున్నారని, వెంటనే ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి దళారులపై చర్యలు తీసుకోవాలని ప్రతాపరెడ్డి అధికారులను కోరారు. ఇప్పటివరకు రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పత్తికి గిట్టుబాటు ధర రాక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ప్రతాపరెడ్డి స్పష్టం చేశారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని వంటేరు ప్రతాపరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- నెలరోజులైన వడ్లు కొనుగోలు చేయడం లేదు - ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతుల ఉసురుపోసుకుంటుండు - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**



మేజర్ న్యూస్,నంగునూర్: కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నెలరోజులైన వడ్లు కొనుగోలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆరోపించారు.ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు దక్కడం లేదన్నారు.కేసీఆర్ హాయాంలో వడ్లు కల్లాలకు రాకముందే సంచులు పంపించి, మిల్లులు టైయ్యాప్ చేపించి, ట్రాన్స్ పోర్ట్ ఏర్పాటు చేసి మరీ రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేశారన్నారు. కానీ రేవంత్ సర్కార్ నెలరోజులైన వడ్లు కొనుగోలు చేయడం లేదన్నారు.కోతులు, పందికొక్కులు వడ్లను నాశనం చేస్తున్నాయని రైతులంతా ఇంటికి వెళ్లకుండా కల్లాల కాడా కావాలి కాస్తురన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి రైతుల మద్దతు కోరాడన్నారు. కానీ ఇప్పుడు వడ్లకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదన్నారు. జగిత్యాల జిల్లా, మహబూబాబాద్, సూర్యాపేట, రాజన్నసిరిసిల్లలో రైతులంతా రోడ్కెక్కి ధర్నాలు చేస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతులను రోడ్డుపై పడేశారన్నారు. ఓట్లప్పుడు ఊరురా తిరిగిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎందుకు రైతుల దగ్గరికి వెళ్లట్లేదన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల బాధలు, కష్టాలు తెలుసుకో వడ్ల కొనుగోలు జరుగుందా లేదా అని రేవంత్రెడ్డి గానీ, మంత్రులు గానీ ఏ ఒక్కరు పట్టించుకోవట్లేదన్నారు. కేసీఆర్ రైతుబంధు రెండు సార్లు ఇస్తే.. మూడుసార్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేసిండని కానీ ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదని చెప్పారు.రేవంత్రెడ్డి రైతుల ఉసురుపోసుకుంటుండన్నారు.రాష్ట్రంలో మక్కలు కొనే దిక్కులేదని కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయలేదని తెలిపారు. రూ.7,521లకు కొనుగోలు చేయాల్సిన పత్తి... కేవలం రూ.5000లకు రైతులు అమ్ముకుంటున్నారన్నారు.దపత్తికి మద్ధతు ధర లేకపాయే.. మక్కల కొనుగోలు కేంద్రాలు లేవు.. వడ్లు రూ .1800లకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు పంట పండించుకునేందుకు కష్టపడాలని పండించిన పంటను కూడా అమ్ముకునేందుకు కష్టపడాలా అని ప్రశ్నించారు.ఇదేనా రేవంత్ రెడ్డి నువ్వు రైతులకు చేసే సేవని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కాలేదని పేర్కొన్నారు.వంద కారణాలు చూపించి చాలా మందికి రుణమాఫీ చేయలేదన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా కేసీఆర్ రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వేశారన్నారు.వడ్ల కొనుగోలు కేంద్రాలకు ముఖ్యమంత్రి రాడు. మంత్రులు రారు. కలెక్టర్లు రారని చెప్పారు.ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ కొనుగోలు చేసిన ప్రభుత్వం రెండు నెలలైనా డబ్బులు ఇవ్వలేదని చెప్పారు.దీంతో చాలా మంది రైతులు దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. సిద్దిపేట జిల్లాలో 3.60 లక్షల ఎకరాల్లో వానకాలం వరి సాగు అయ్యిందని 9 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండుతాయని కానీ ఇప్పటి వరకు అధికారులు వెయ్యి మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనలేదన్నారు.కేసీఆర్ హాయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలా జీతాలు ఆపి మరీ.. రైతులకు రైతుబంధు డబ్బులు వేశారన్నారు. 11సార్లు కేసీఆర్ రూ.72,815కోట్లు రైతుబంధు డబ్బులు వేశారన్నారు. రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, ఇచ్చే తెలివి కూడా రేవంత్ రెడ్డికి లేదన్నారు.ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్ ను వదిలి, కొనుగోలు కేంద్రాల్లోకి వెళ్లి వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని రైతులకు మద్ధతు ధర ఇవ్వాలని రూ.500 బోనస్ ఇవ్వాలని లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.ఈ సమావేశం లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డైట్, కాస్మోటిక్ చార్జెస్ పెంపుపై హాస్టల్ విద్యార్థుల హర్షం



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...కాస్మోటిక్ చార్జెస్ పెంచటంపై సంగారెడ్డి పట్టణం లోని ప్రభుత్వ బాలుర ఆనంద నిలయం హాస్టల్ మరియు సమీకృత బాలుర వసతి గృహంలోహాస్టల్ విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శనతో మరియు

**- సీఎం, మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతున్న హాస్టల్ విద్యార్థులు - ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ కి డైట్ చార్జెస్,**

మిఠాయిలు ఒకరికొకరు పంచుకుంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారులు నాగేశ్వరరావు, మల్లికార్జున్ ప్రజా ప్రభుత్వం పెంచిన చార్జెస్ వివరాలను విద్యార్థు లకు వివరించారు,విద్యార్థులకు 2100 రూపాయలు, అదేవిధంగా బాలురకు కాస్మోటిక్ చార్జెస్ 150, 200 రూపాయలు,బాలికలకు 175, 275 రూపాయలు పెంచినట్లు చెప్పారు. గతం కంటే 40 శాతం పెంపుదల పట్ల విద్యార్థులు వారి సంతో షాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , జిల్లా మంత్రి. దామోదర్ రాజా నర్సింహా మంత్రివర్యుల ఫోటోలు, అధికారుల ఫోటోలు, పెంచిన చార్జీల ప్లకార్డులు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి శంకర్ మరియు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొనడం జరిగింది

## అనుమతులు లేకుండానే అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణా

**- ప్రభుత్వ భూమిలో నుండి మట్టి తరలింపు - రెవెన్యూ అధికారులను నిర్లక్ష్యం ఎందుకు..?**

కొండాపూర్, మేజర్ న్యూస్ : అక్రమ మట్టి రవాణాలో సంగారెడ్డి జిల్లాలో నెంబర్ వన్ కేరఫ్ అడ్డాగా కొండాపూర్ మండలం మారుతుంది. గత మూడు రోజుల నుండి గొల్లపల్లి గుంతపల్లి గ్రామాల శివారులో నుండి జెసిబి టిప్పర్ల సహాయంతో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పరిశ్రమల్లోకి అర్ధరాత్రి పూట ప్రభుత్వ భూముల్లో నుండి మట్టి రవాణా జరుగుతుంది. ఒక రోజైతే ఓకేరెండు రోజుల నుండి అక్రమంగా అనుమతులు లేకుండా మట్టి రవాణా జరుగుతుంటే కొండాపూర్ రెవెన్యూ అధికారులు ఈ అక్రమాలపై నిర్లక్ష్యం ఎందుకు? అందులో రెవెన్యూ అధికారి అనుమతులు ఉన్నాయంటున్న ఆర్.ఐ మహాదేవ్. తాసిల్దార్ వివరణ గొల్లపల్లి, గుంతపల్లి గ్రామలలో మట్టి రవాణాకు ఏలాంటి అనుమతులు ఇవ్వలేము.అసైన్ భూముల్లో అక్రమంగా మట్టి తరలించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజా ప్రతినిధులు లేకుండానే వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొండాపూర్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్కాపూర్ సొసైటీ లో శనివారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి ఏవో ఏఈఓ సొసైటీ సిబ్బంది పక్కనే ఉన్న టైర్ల పంచర్ దుకాణం దారులతో కలిసి కేవలం ఏడు మందితో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సొసైటీ కార్యదర్శి కూడా లేకుండానే సొసైటీకి పాలకవర్గం ఉన్నప్పటికీ చైర్మన్ కానీ డైరెక్టర్లు ఎవరూ లేకపోవడం గమనార్హం, సంబంధిత శాఖ అధికారి డిసిఓను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాల మేరకే అన్ని కేంద్రాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఎవరు లేకుండానే వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం చాలా బాధాకరమని మల్కాపూర్ సొసైటీ పాలకవర్గ చైర్మన్లు, డైరెక్టర్లను సంప్రదించకుండానే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

## మట్టి మాఫియాపై పోలీసులు మెరుపు దాడులు

**9 మందిపై కేసులు - 5 టిప్పర్లు, 1-హిటాచీ పట్టివేత - ఎస్సై శివానందం**



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణం శివారులోని టాటా కాఫీ దగ్గర రాత్రి సమయంలో గత వారం రోజుల నుంచి మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తుండగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం రాత్రి తూప్రాన్ పోలీసులు తూప్రాన్ పట్టణ శివారులో గల మట్టి మాఫియాపై పై మెరుపు దాడులు చేశారు. వారికి సంబంధించిన 5 టిప్పర్లు, 1 హిటాచి పట్టుకొని తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు రాత్రి ఒంటిగంట సమయంలో తరలించారు ఈ సందర్భంగా తూప్రాన్ ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు, ఇకనుంచి ఎవరైనా మండలంలోని మట్టిని గాని, ఇసుకను కానీ, అనుమతులు లేకుండా నడిపించినట్టయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# బైక్ ఢీకొని మహిళా మృతి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం పట్టణంలోని ఆదివారం నాడు ఉదయం 7.40 గంటల ప్రాంతంలో ఒక మహిళ పేరు చంద్రకళ భర్త రమేష్, వయస్సు 50 సంలు ఎల్ఐజి ఆర్ సి పురం నుండి నడుచుకుంటూ వచ్చి డైమండ్ పాయింట్ దగ్గరలోని టాటా మోటార్స్ జాస్పర్ ఇండస్ట్రీస్ ఎదురుంగా %చీఎ% 65 రోడ్డు దాటుతుండగా పటాన్చెరు వైపు నుండి వస్తున్న జావా బబ్బర్ %దితి చీశీ.ఖా 15ఖీవీ% 1050 గల దానిని నడిపే వ్యక్తి తన మోటార్ సైకిల్ ను అతివేగం అజారుతా నడుపుతూ వచ్చి %ఖ% టర్న్ తీసుకొని ఆర్సిపురం వెళుతూ అట్టి మహిళకు టక్కరు ఇవ్వగా సదరు మహిళ రోడ్డుపై పడిపోయి కుడి చేతికి గుండెకి ఇరువైపులా పై పెదవులకు పొట్ట భాగంలో మరియు పన్నులకు గోకుడు గాయాలు అయినవి. అట్టి యాక్సిడెంట్ చూసిన అక్కడివారు అట్టి మహిళను ప్రభుత్వ ఆసుపత్రి పటన్చెరుకు ఆటోలో తరలించి ఆ విషయం ఆ మహిళా కుమారుడైన చింతమడక భార్గవకు ఫోన్లో తెలిపినారు ఆమె కుమారుడు చింతమడక భార్గవ్ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి పటాన్చెరుకు చేరుకొని మెరుగైన చికిత్స నిమిత్తం తన తల్లిని ధ్రువ హాస్పిటల్ కు తీసుకోని వెళ్లి అడ్మిట్ చేసినాడు. చికిత్స పొందుతూ తన తల్లి ఉదయం అందాజా 10.52 గంటలకు చనిపోయినదని,తర్వాత అట్టి బైక్ నడిపిన వ్యక్తి వివరాలు తెలుసుకోగా అతని పేరు షేక్ షఫీ %ూ/శీ% హుస్సేన్, వయస్సు 33 సంవత్సరంలు నివాసం అంబేద్కర్ కాలనీ పటాన్చెరు అని తెలిసినది అని , అట్టి యాక్సిడెంట్ చేసిన షేక్ షఫీ తన తల్లిని ప్రభుత్వ ఆసుపత్రి పటాన్చెరు వద్ద వదిలిపెట్టి అక్కడినుండి వెళ్ళిపోయినాడని తెలిపినారు.

## వంద వారాల జ్ఞానమాల విజయవంతం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ మండల పరిధిలోని అనుమగల్ హయత్ నగర్ ఓల్డ్ నేషనల్ హైవే పక్కన ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో వంద ఆదివారాలు పూలమాల విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, రాష్ట్ర జ్ఞాన ప్రచార సభ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల బాబు ముఖ్య అతిథులుగా, రాష్ట్ర నాయకులు క్రాంతి, రాష్ట్ర టీయూఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బల్దేవా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు దిండు ప్రవీణ్ గౌడ్, అంబేద్కర్ విగ్రహ దాత బోడ నరసింహ, ప్రధాన కార్యదర్శి జయ ఈశ్వర్, గంగని లక్ష్మయ్య, బోడ యాదయ్య, పుడీల నరసింహ,గంగని శ్రీనివాస్, గంగని రాము, కోటపాక రమేష్, గుడేటి లింగస్వామి, పెద్ద ఎత్తున అభ్యుదయ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి చేయూత





హయత్ నగర్, మేజర్ న్యూస్ః పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూ తనం దించింది. ఆదివారం నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో చింతకుంట వెంకటేశ్వర్లు- ఆది లక్ష్మి కుమార్తె కీర్తి వివాహానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పుస్తె, మెట్టెలు, చీర, గాజులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడపిల్లల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక మందికి పుస్తె మట్టలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల రజినీకాంత్, లోకేశ్, హర్షవర్ధన్, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం మార్నింగ్ వాక్ లో భాగంగా శ్రీనివాస కాలనీలో పర్యటించి, కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని పలు విధుల్లో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని తెలపడంతో కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులతో సమీక్షించి, వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మాణిక్ రెడ్డి, ధర్మారెడ్డి, కృష్ణ, వెంకట్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ఏర్పాటుకు శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ వారు ముందుకు రావడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. అదేవిధంగా మారుతున్న జీవన విధానంతో మన లైఫ్ స్టయిల్ లో మానసిక ఒత్తిడితో అనేక మంది మానసిక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో శారీరక ధృఎఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామాలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని కార్పొరేటర్



నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి : టి.చిరంజీవులు మాజీ ఐఎఎస్ అధికారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బీసీ లు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కన్వీనర్, మాజీ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం మిర్యాలగూడలో జరుగుతున్న బీసీ గర్జన కుఎల్ బీ నగర్ నుంచి పలువురు బీసీ నేతలు బయలుదేరి వెల్లారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు చిరంజీవులు, పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కన్వీనర్ టీ చిరంజీవులు మాట్లాడుతూ బీసీ లను ఇన్ని రోజులు రాజకీయ పార్టీలు వోట్ బ్యాంకుగా వాడుకుని అభివృఎద్ధి, సంక్షేమం గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లు సంక్షేమ పథకాలకోసం పోరాటాలకు. ముగింపు పలికాలని కోరారు. రాజకీయ చైతన్యం భూమిక గా రాజ్యాధికారం సాధించేంత వరకు పోరాటం చేయాలని కోరారు. బీసీ డాక్టర్ల ఫోరమ్ కన్వీనర్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ బీసీ గర్జన బీసీ లకు ఆత్మ గౌరవ బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ కేవి గౌడ్, జాతీయ స్పోక్స్ పర్సన్ వేముల కొండల్ గౌడ్,ఉపాధ్యక్షులు చెన్న శ్రీకాంత్ ,బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీ జె ఎసి చైర్మన్ అవ్వారు వేణు కుమార్ ,రంగారెడ్డిడీసీసీ స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్ ,మేరు సేవా సంఘం అధ్యక్షుడు అశోక్ ,మేరు బీసీ రిజర్వేషన్ల పోరాటసమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## భరత్ నగర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ చౌరస్తా వద్ద శనివారం సాయంత్రం 'సదర్ ఉత్సవాలు' ఘనంగా జరిగాయి. స్థానిక యాదవులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవం పురస్కరిం చుకుని తమ ఇళ్ళవద్ద దున్నలను అందంగా ముస్తాబు చేసి, పూజ నిర్వహించి భరత్ నగర్ చౌరస్తాకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భం గా స్థానిక యాదవ్ సోదరులు దున్నపోతుల తో నిర్వహించిన విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ హజరై,తోటి యాదవ్ సోదరులకు దీపావళి, సదర్ ఉత్సవ శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, వెంకటేష్, ఫారుక్, నరసింహ, ముక్తార్, షకీల్, మల్లేష్, జగదీష్, సలీం, దశరథ్ రెడ్డి, శివాజీ, ఫైజల్, అజయ్, నాని,పద్మ, సురేష్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## 117 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ..

### ఘనంగా నిర్వహించిన ఇసమియా బజార్ ఆర్య వైశ్య సంఘం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా కోఠి ఇసామియా బజార్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక శ్రీ రామసహిత సత్యనారాయణస్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛణల మధ్య సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో 117 జంటలు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం , మన సంస్కృఎతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసేందుకు ప్రతి ఏటా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమిరిశెట్టి అనిల్ కుమార్ తెలిపారు.

## ఆర్థవార్షిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన జీ మీడియా కార్పోరేషన్ లిమిటెడ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్ ( జీ మీడియా), భారతదేశం లో అతిపెద్ద వార్తా నెట్వర్క్లలో ఒకటైన జీ మీడియా ,2024 సెప్టెంబర్ 30న ముగిసిన అర్థవర్షిక కాలానికి తన ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. హెచ్1 ఎఫ్వై25లో జీ మీడియా మొత్తం ఆదాయం రూ.3066.6 మిలియన్లుగా నమోదైంది. ఈబిఐటిడిఏ –166.6 మిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే నష్టాల్లో తగ్గుదల కనిపిస్తోంది, ఇంతకుముందు హెచ్1 ఎఫ్వై 24లో ఈ నష్టం –399.6 మిలియన్లుగా ఉంది. జీ న్యూస్, సంస్థ యొక్క ప్రముఖ హిందీ వార్తా చానల్, భారతదేశంలో నాలుగవ స్థానంలో నిలిచి 58 మిలియన్ల వీక్షకుల పరిధిని సాధించింది. అదే విధంగా జీ బిజినెస్ 77.4% మార్కెట్ వాటాతో హిందీ బిజినెస్ వార్తల విభాగం లో ముందంజలో ఉంది. కంపెనీ డిజిటల్ విభాగం 11 భాషల్లో 18 బ్రాండ్లతో క్యూ2 ఎఫ్ వై 25లో 1.9 బిలియన్ల పేజీ వ్యూస్ 214 మిలియన్ల మాసిక యాక్టివ్ యూజర్లను సంపాదించింది. సంస్థ, షేర్హోల్డర్ల ఆమోదంతో, రూ.200 కోట్లు సమీకరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ నిధి సేకరణలో భాగంగా 13,33,33,333 సంపూర్ణ పూనియత కన్వర్టిబుల్ వారెంట్లను జారీ చేయనుంది .మరింతగా, జీ మీడియా యొక్క అనుబంధ సంస్థ అయిన జీ ఆకాష్ న్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లుట్ డిజిమేట్ ప్రైవేట్ లిమిటెడ్లో పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. డిసెంబర్ 31 లోపు ఈ పెట్టుబడి పూర్తి కావచ్చని భావిస్తున్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తా

## ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన రావునగర్ కాలనీ వాసులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని రావునగర్ కాలనీ, శ్రీ వెంకటశివ టవర్స్ వాసులు మర్యాద పూర్వ కంగా కలిసి, శాలువాతో సన్మానించి, స్వీట్స్ అందచేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రావు నగర్ కాలనీ అధ్యక్షుడు జోషి, శ్రీ వెంకట శివ టవర్స్ అధ్యక్షులు చింత శ్రీనివాస్ మాట్లాడుతూ..గత 50 సంవత్సరాల క్రితం రావునగర్ కాలనీ ఏర్పడిందని, ఇందు లో 35 ఇండిపెండెట్ గృహాలు, శ్రీ వెంకట శివ టవర్స్ అపార్టుమెంట్ లలో 62 కుటుంబాలు నివాసం ఉంటున్నాయ ని చెప్పారు. కాలనీలో దొంగల బెడద అధికం గా ఉందన్నారు. వినా యక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అపార్ట్ మెంట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయ కుని విగ్రహం వద్ద సౌండ్ బాక్స్ దొంగతనం జరిగిందని తెలిపారు. గత వారం రోజుల క్రితం కాలనీలో ఓ ఇంటిలో కూడా దొంగతనం జరిగిందని చెప్పారు. కాలనీలో రెండు ప్రధాన రహదారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కోరారు. దీనికి సానుకూలం గా స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు లక్ష్మిసుధా, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి

## హైదర్ నగర్ గ్యార్వీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ గ్రామ పరిధిలోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీ ప్రజలు నిర్వహించిన గ్యార్వీ వేడుకల్లో కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్నీ మతాలు కులాలు ఒక్కటే అనే విషయాన్ని గుర్తించి మత సామరస్యంతో అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు. అన్నీ మతాల సారం ఒక్కటేనని, ఒకరికి ఒకరూ ప్రేమా ఆప్యాయతలతో సహాయపడుతూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. హైదర్ నగర్ ప్రాంతం తనకు రాజకీయంగా పుట్టినిల్లు వంటిదన్నారు. ప్రజా ప్రతినిధిగా మొదటి ప్రస్థానం హైదర్ నగర్ లో మొదలయ్యిందని అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగిందన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపించిన హైదర్ నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేసినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు, పాఠశాలలకు, ప్రార్థన స్థలాల కోసం భూములను ఆరోజుల్లోనే ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మొహమ్మద్ గౌసుద్దీన్, గొట్టిముక్కల బాస్కర్ రావు, స్థానిక నాయకులు కలీమ్, నక్క శ్రీనివాస్, న్యాయవాది శ్రీకాంత్, నర్సింగరావు, వెంకటేష్, సలీమ్, మహిళ నాయకురాలు జుబేదా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# నాణ్యమైన వైద్య సదుపాయాలను అందించాలి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : చిన్న స్థాయిలో సామాన్యులకు అందుబాటులో ఉండేలాగా, నాణ్యమైన వైద్య సదుపాయాలను అందించాలని డా.రూపాస్ ఉమెన్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ఉండాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కోరారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డా.రూపాస్ ఉమెన్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు షామీర్పేట్ హనుమంత్ రావు, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, నాయకులు మాదాస్ నవీన్, అనీల్ రెడ్డి , అరుణ్, నిర్వాహకులు డా.రూపా, డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్..కార్తీక మాసం సందర్భంగా ఆదివారం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆశీర్వచన చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ భూపాల్ రెడ్డి ,విట్టల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్ఫత్ నగర్‌లో..ఘనంగా 'గ్యార్వీ షరీఫ్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఉల్ఫత్ నగర్ లో శనివారం రాత్ర గ్యార్వీ షరీఫ్ వేడుక భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. స్థానిక మసీదు వద్ద ఉల్ఫత్ నగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మల్కాజిగిరి సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు హబీబుద్దీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం, అమీనుద్దీన్ హజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో వారు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తదుపరి స్థానిక యువకులు గ్యార్మీ షరీఫ్ జెండాలతో పుర వీధుల్లో ఉరేగింపు జరిపారు. ఈ వేడుకలో స్థానిక మైనారిటీ నాయకులు నవాబ్ సాహబ్, ఇమామ్, ఇర్ఫాన్ సాహబ్, అస్గర్, షౌకత్, సాధిక్, ఫరాజ్, ఎండిషరీఫ్, అక్బర్,బాబు, జైనుద్దీన్, స్థానిక యువత పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి 5 లక్షల విరాళం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అష్టలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో బాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని మధురా నగర కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో అష్టలక్ష్మి విగ్రహాల నిమిత్తం కోనేరు శ్రీనివాస 5 లక్ష్యల రూపాయలు విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అష్టలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో దాతలు ముందుకు వస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వస్తు రూపేనా, ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణువర్ధన్ రావు, సిహెచ్ లింగయ్య, హేమంత్, రాంబాబు, మద్దయ్య, రామ లక్ష్మా రెడ్డి, హన్మంత్ రావు, బసవరాజు, ఎస్.శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, నాగేశ్వర రావు, మురళి, సుధాకర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ రామోజు శివకుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ గా బిఆర్ నాయుడు, బోర్డ్ సభ్యులుగా నన్నూరి నర్సిరెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కూకట్ పల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీరామోజు శివ కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాతూరు వెంకట్రావు, చేవెళ్ల పార్లమెంట్ నాయకులు ఎన్ఎస్ రాజు లు వారికి మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్ చేవెళ్ల పార్లమెంట్ నాయకులు సాయిరామ్, సందీప్, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.